ఫిలిం సలహా కమిటీ

కొద్దిరోజుల్లో పేర్లను ప్రకటిస్తామని శ్రీ గోపాలరెడ్డిగారి వెల్లడి

కొద్ది రోజుల్లోనే ఇరవైమంది సభ్యులతోకూడిన అఖిలభారత ఫిలిం సలహా కమిటి ఏర్పడబోతున్నది.

ఈ విషయాన్ని కేంద్ర సమాచార, టూరిస్టు శాఖమంత్రి శ్రీ జెజవాడ గోపాలరెడ్డి ఈ వారంలోనే మద్రాసులో జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

ఈ కమిటీలో భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షునితోసహా ఏడుగురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూషన్-ఎగ్జిబిషన్ శాఖలకు చెందిన యిద్దరు, ఒక సాంకేతిక నిపుణుడు, ఒక కథారచయిత, ఇద్దరు ఆర్టిస్టులు, ఫిలింపరిశ్రమతో ప్రత్యక్షంగా సంబంధంలేని అయిదుగురు అధికారులూ వుంటారు.

ఈ ఫిలిం సలహా కమిటీ ఫిలిం పరిశ్రమకు సంబంధించిన అనేక క్లిష్టసమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి సహాయపడేందుకు ఉపయోగపడుతుంది. ఇన్‌కమ్‌టాక్స్ సలహా కమిటీ, సేల్ టాక్స్ సలహా కమిటీ అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాల్లో ప్రదర్శనకు తగిన చిత్రాలను ఎన్నికను చేసే విషయంలోనూ, యింకా తదితర విషయాల్లోనూ ప్రభుత్వానికి సలహా యిస్తుంది.

అంతకుముందు శ్రీ గోపాలరెడ్డి ఒక సన్మాన సభలో ప్రసంగిస్తూ ఫిలిం ఫెడరేషన్ బలపడటానికి, దానికి మొత్తం ఫిలింపరిశ్రమలో ప్రధానమైన పాత్ర వుండేటట్లు చేయడానికి తన శక్తినంతనీ లేకుండా కృషిచేయదలచానని వాగ్దానం చేశారు.

అయితే ఫిలిం ఫెడరేషన్‌కు బలపరచినంతమాత్రాన కొన్ని కారణాల వలన దానినుండి విడిపోయిన వ్యక్తులను ఫిలిం సలహా కమిటీని ఏర్పాటు చేసే సందర్భంలో నిర్లక్ష్యం చేయడలచలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

ఈ సన్మాన సభకు దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలివారు, శ్రీ బి. నాగిరెడ్డి నాయకత్వాన గల దక్షిణ భారతమోషన్ పిక్చర్ స్టూడియో అసోషియేషన్‌వారు, శ్రీ యస్.యస్. వాసన్ నాయకత్వాన గల దక్షిణ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోషియేషన్‌వారూ సంయుక్తంగా ఏర్పాటుచేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా చిత్రాలు

వచ్చే 12 మాసాల్లో అమెరికా పాకిస్తాన్‌కు రెండువందల ఫిలిం చిత్రాలను సరఫరా చేయడానికి పాకిస్తాన్ వాణిజ్యమంత్రిత్వశాఖకు, అమెరికా మోషన్ పిక్చర్స్ ఎగుమతుల సంఘం వారికి మధ్య ఒక ఒడంబడిక జరిగింది.

సగటున ఒక్కొక్క అమెరికన్ చిత్రం అయిదువేల రూపాయల ఖరీదు కాగలదు. దిగుమతి చేసుకునే రెండు వందల చిత్రాలకు పాకిస్తాన్‌కు పది లక్షల రూపాయలు మాత్రమే అవుతుంది.

పాకిస్తాన్‌లో ఉర్దూ చిత్రాలకొరత

పాకిస్తాన్‌లో ఉర్దూ చిత్రాలకొరత ఏర్పడటంతో అనేక సినిమా థియేటర్లు మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడబోతున్నది.

ఈ విషయాన్ని పాకిస్తాన్ ఫిలిం ఎగ్జిబిటర్సు అసోషియేషన్ వారు కరాచీలో ప్రకటించారు.

భారతదేశంలో తయారైన చిత్రాలను దిగుమతిచేసుకోవడంపై నిషేధాన్ని జారిచేయడంవలన ఈ కొరత ఏర్పడింది.

పాకిస్తాన్‌లో నిర్మాణమవుతున్న చిత్రాలు ఏమీ బాగుండకపోవడం వలన ప్రేక్షకులు వాటిని చూడడం లేదు.

అంతర్జాతీయ ఫిలిం సొసైటీవారిచే జర్మనీ చిత్రాల ప్రదర్శన

విజయవాడలోని అంతర్జాతీయ ఫిలిం సొసైటీవారు సెప్టెంబరు 29 వ తేదీన ఆంధ్ర ఫిలిం ఛాంబర్ వారి భవనంలో ఆహ్వానితులకు "ఎన్‌కౌంటర్ విత్ జర్మనీ" (జర్మనీలో యాత్ర) యూత్ ఆక్టిరోడ్, క్రిస్టమస్ ఇన్ జర్మనీ అనే చిత్రాలను ఆహ్వానితులకు ప్రదర్శించారు.

శాంతారామ్ నూతన వర్ణ చిత్రం

ప్రఖ్యాత దర్శక - నిర్మాత శ్రీ వి. శాంతారామ్ తన నూతన వర్ణచిత్రమైన "నెఫ్రా"కు సంబంధించిన షూటింగు కార్యక్రమాన్ని వరుసగా 40 రోజుల పాటు రాజకమల్ స్టూడియోస్‌లో పూర్తిచేశారు.

ఈ చిత్రంలో సంధ్య అతి ముఖ్యమైన పాత్రను నిర్వహించుచున్నది. సంధ్యకు ఎదురుగా నూతన నటుడు ప్రసంత్ నటిస్తున్నాడు. ఎస్. రాజన్, ఉజ్జాస్, లలితాపవార్, మన్‌మోహన్ క్రిష్ణన్, ముంతాజ్‌లు ఈ చిత్రంలో ఇతర నటీనటులు.

హైజర్ పైపూరీ వ్రాసిన ఆరు పాటలకు రామ్‌లాల్ సంగీతాన్ని రూపొందించారు. లతా మంగేష్కర్, మహమద్ రఫీ పాడిన పాటలు పాడుతున్నారు.

ఇక ఇప్పుడు ఒక నెలరోజుల పాటు అవుట్ డోర్ షూటింగ్ కోసం శ్రీ శాంతారామ్ తన బృందంతో రాజస్థాన్‌కు వెళ్ళారు.

మీకు తెలుసా?

నేటి ప్రముఖ హిందీ నటులలో ఒకరైన రాజేంద్ర కుమార్ సినిమాలలో నటించడానికి ముందు పదేండ్లపాటు అసిస్టెంట్ ఫిలిం డైరెక్టరుగా పని చేశాడు.

* * *

శాంతారామ్ తీసిన అనేక చిత్రాల్లో నటించి పేరు ప్రతిష్ఠలు గడించుకొన్న సంధ్య అసలు పేరు విజయదేశాయి. ఆమె కొంత కాలం నాటకాల్లో నటించింది.

* * *

ఆగ్రశ్రేణికి చెందిన మీనా కుమారి మొట్టమొదటి నాయకిగా నటించింది, దిలీప్‌కుమార్, రాజ్ కపూర్, అశోక్ కుమార్ లాంటి వారితోగాక హాస్యనటుడైన ఆగాతో. చిత్రం పేరు 'బచ్చన్ కా ఖేల్'.

* * *

బొంబాయి ఫిలింతార స్మృతి నిధి కలకత్తాలోని ఒక ధాంధపు క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. ఆమె తల్లిదండ్రులు విద్దరూ ఉపాధ్యాయులే. తండ్రి స్కాటిష్ చర్చి కాలేజీలో హెడ్‌మాస్టర్, కాగా, తల్లి మరోస్కూలు హెడ్‌మిస్ట్రెస్‌గా పనిచేస్తున్నది.

అంజలీవారి హిందీ చిత్రంలో వైజయంతీమాల

అగ్రశ్రేణికి చెందిన సినిమాతారలలో ఒకరైన వైజయంతీమాల అంజలీ పిక్చర్సువారు తీయబోతున్న హిందీ చిత్రంలో నటించబోతున్నది.

అంజలీ పిక్చర్స్ నిర్మాత శ్రీ ఆదినారాయణరావు తన బృందంతో రాజస్థాన్‌కు వెళ్ళారు.

తెలుగు సినిమాలు: కథల చిత్రీకరణ

23-9-62 ఆదివారం విశాలాంధ్ర 'చిత్రజగత్తు'లో శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారు తెలుగుసినిమాలను దుయ్యబట్టారు. విశేషించి "కులగోత్రాలు" సినిమాపై మరీ విరుచుకుపడ్డారు.

శ్రీ కుటుంబరావుగారు ఆధునికయువ స్వభావాన్ని బాగా ఆకళింపు చేసుకున్నవారు. దానిమీద వారికి అపారమైన సానుభూతికూడా వున్నది. అలాంటివారే సినిమాలపై ఇలా బండిలోటం విచిత్రం. ఇంతకీ ఆ విమర్శలోని ముఖ్యాంశాలను పరిశీలిద్దాం.

(1) సినిమాలలో అన్నీ ప్రేమపెళ్ళిళ్ళే. కాని చేటి సమాజంలో పెద్దలు చేసే పెళ్ళిళ్లు, ఇంకొంచెం ముందుకు పోతే విధవా వివాహాలు ఎక్కువ. దీన్నిబట్టి సినిమాలు సామాజిక వాస్తవికతకు దూరంగా ఉంటున్నాయని మొదటి అభియోగం.

(2) సినిమాలలో పాత్రల మధ్య ఉండే సంఘర్షణ తెచ్చి పెట్టుకున్నదే గాని, నిక్కమైన సంఘర్షణ ఒక్కటీ లేదు. ఈ రకంగా నకిలీ సంఘర్షణతో సినిమాలు నింపి, జనాన్ని కుహనా ఉద్వేగాల్లో రంజింపజేస్తున్నారనేది రెండవ అభియోగం.

ఈ నాటి తెలుగు సినిమారంగం ప్రధానంగా వ్యాపారరంగం. లాభాలమీద జీవిస్తుంది. అసలుకు మోసం లేకుండా బయటపడాలనే ప్రతి చిత్రనిర్మాత ఆరాటపడతాడు. లక్షలతో పనిచేస్తుంది!

ఈ పరిస్థితుల్లో లక్షలాది జనాన్ని మెప్పిస్తేనే సినిమాబతికి బట్టకట్టి కలుగుతుంది. లేకపోతే అధోగతే. కాబట్టి జనరంజకంగా ఉండేమార్గాలను ఆలోచించి సినిమాలను ఫక్కీలోనే తీయక తప్పటంలేదు.

ప్రేమపెళ్ళిళ్లు ఈ సమాజంలో జరగవనటం నిజంకాదు. అవునైన పరిస్థితులు లేనంమాత్రాన అందరూ తలబద్దిపూజకోసం. పెద్దవాళ్ళ ఆమోదం లేకపోయినా, ముఖ్యంగా కాలేజీలలో ప్రేమ పెళ్ళిళ్ళు ఎక్కువగానే జరుగుతున్నాయి. ఇకవాటిని గురించి చిత్రాలు తీస్తే తప్పేమిటి? పెద్దలు చేసే పెళ్ళిళ్ళు లేకేలేవని ఎవరన్నారు? ఏదో ఒక ప్రత్యేకత ఉంటేనేకాని కళారూపం రక్తికట్టదు. ప్రేమపెళ్ళిళ్లూ ఇంటెన్సిటీ కళారూపానికి అనుకూలంగానూ, అనువుగానూ ఉంటాయి. అందుకే వాటిని వెండితెరకు ఎక్కించడం.

బాబూ మూవీస్ వారి 'మంచి పనులు' చిత్రం ఈ మధ్య బాగా డబ్బు చేసుకుంది. నిజానికి కథానాయకుడు ప్రేమపెళ్ళిమానేసి, చచ్చిపోయిన అన్నాయికి ఇచ్చిన మాట కోసం వేరే పెళ్లి చేసుకుంటాడు. శ్రీ కుటుంబరావుగారు దీన్ని 'సెంటిమెంట్' అని తిట్టారు. సినిమా ప్రత్యేకతవున్నదికనుక ప్రేమపెళ్ళిమానేయడాన్ని దర్శకుడు ఉదాత్తంగా చిత్రించాడు. దానికి తద్గతమైన జనాదరణ కూడా వచ్చింది. ఇదికూడా తప్పేనంటారా? ఈ చిత్రములో చూపెట్టిన సంఘర్షణ వాస్తవమయినదేగదా!

ఇంకొంచెం వెనక్కివెళ్ళితే "పెద్దకొడుకు" "పెళ్లి కానుక" చిత్రాలను పరిశీలించవచ్చు. ఆ చిత్రాల్లోని నాయికా నాయకులు ప్రేమపెళ్ళిళ్లు మానేస్తారు. ప్రత్యేక పరిస్థితులవల్ల మనసారా ప్రేమించినవారు ఏది చెప్పినా చెయ్యబూనుతుంది. ప్రేమలో ఒక రకమయిన ఆరాధన, పూజ్యభావం పాదుకొని వుంటాయి.

శ్రీ కుటుంబరావుగారి మొట్టమొదటి అభియోగానికి 'మాయింటి మహాలక్ష్మి' చిత్రం చక్కని సమాధానం. అందులో నాయిక తన తండ్రి దురవస్థ చూడలేక, రెండో సంబంధానికి ఒప్పుకుంటుంది. నాయకుడి కూతురు వితంతువు వివాహానికి సాహసిస్తుంది. ఇది వాస్తవికత కాదా?

ఇక సంఘర్షణ గురించి చెప్పుకుందాం. "నో కంప్లిక్ట్స్ నో డామా" అన్నాడు 'ఏ'. కాబట్టి సంఘర్షణ సినిమాకు ప్రాణం. ఆ సంఘర్షణ వాస్తవికానికి దగ్గరగా ఉండాలంటారు శ్రీ కుటుంబరావుగారు.

కిందటేడాది విడుదలయిన "భార్యాభర్తలు" చిత్రంలో నాయికా నాయకుల మధ్య చాలా తీవ్రమయిన సంఘర్షణ వుంది. ఆమాటకొస్తే ఆ చిత్రానికి అదేప్రాణం. ఆ సంఘర్షణను కృత్రిమమయినదని ఎవరూ తప్పు పట్టలేదు. ఆనినిమాచూచినమామూలు ప్రేక్షకుడు "దీనిలోరీతి, నీతికూడా నమ్మదగ్గదిగా వున్నాయ"ని అభిప్రాయ పడ్డాడు. శ్రీ కుటుంబరావుగారు దానికేమంటారు?

"కులగోత్రాలు" చిత్రంలో మెడిసిన్ చదివే అమ్మాయి సెలూన్ వీరులు కట్టడం తప్పనాఅతి పేలవమయిన విమర్శ చేయటం విచిత్రంగా వుంది. ఇందులో కథానాయికకు కులగోత్రాలున్నాయని శ్రీ కుటుంబరావుగారి వాదం. ఆ సంగతేదో భూమయ్యగారికి నచ్చచెప్పి ఒప్పిస్తే మనకి గాథ, కథానాయకుడికి వ్యథా తప్పేవేమో!

కథానాయకుడు తన తల్లిని, తోబుట్టువును భక్తిగా చూచాడేనని మరో విమర్శ. ప్రేమపెళ్ళి చేసుకునే వారికి తాను పుట్టిపెరిగిన యింట్లోవారి మీద మమకారం చచ్చిపోవాలనా శ్రీ కుటుంబరావుగారి ఉద్దేశం? కథానాయకుడు మనసిచ్చి పుచ్చుకున్న కథానాయికను మోసం చేయవస్తే, కన్న తల్లి, తన తోబుట్టువును మర్చిపోలేడు. తల్లీ కొడుకుల మధ్య ఆ అనురాగానికి ప్రేక్షకులు కరిగిపోయారు. ఇందులో తప్పు పట్టవలసినదేముంది? తండ్రికొడుకుల మధ్య సంఘర్షణ కృత్రిమమయినదని మరొక ఆక్షేపణ.

దీన్నిబట్టి ఆ కథ సుఖాంతం గావడం శ్రీకుటుంబరావుగారికి ఇష్టం లేనట్లు కన్పడుతోంది. భూమయ్యలో పరివర్తన చాలా సహజంగానూ, హేతుబద్ధంగానూ చిత్రించారని ఒప్పుకుంటే ఈ విమర్శ నిలవదు.

సినిమాల పైన ఎంతకోపంవుంటే మాత్రం ఏనాటి 'మాలపిల్లనో' ముగ్గులోకి తీసుకొచ్చి తిట్టాలా?

'మాలపిల్లను' కథానాయికగా పెడితే వూరూ పేరూ లేకుండా పోయేదన్నారు. ఓ చిత్రంలో కవిపాత్ర కావాలనుకోండి. ఏ పిసి విమర్శకుడినో, రచయితనో పెడితే ఆ పాత్ర రక్తికడుతుందా?

సినిమాలు జనాన్ని పాడుచేస్తున్నాయని శ్రీ మున్షీ మొదలైన ఛాందసులు ఒకపక్కనుంచి గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడొచ్చే సినిమాలలో అంతా చెత్తతప్ప పనికొచ్చేదేమీ లేదని శ్రీ కుటుంబరావుగారి లాంటి ఆధునికులు తిట్టిపోస్తున్నారు. అటు వారికీ, ఇటు వీరికీకూడా సినిమాలమీద ఈ మక్కువ త్రిమూ సాంఘభాతి ఉన్నట్లు కనపడదు. ఎన్నాళ్ళున్నా సినిమాపులు వారికి ఈ కత్తిమీద సాము తప్పదా?

చిత్రజగత్తు

సినిమా ప్రపంచం

సినిమా ప్రపంచం అంటే వెండితెరపైన ప్రేక్షకులుచూసే ప్రపంచం. ప్రేక్షకుల వినోదంకోసం సినిమా కథకులూ, ఆర్టు డైరెక్టర్లూ, కెమెరామెన్, మేకప్ ఆర్టిస్టులూ కృషిచేసి సృష్టిస్తున్న ప్రపంచం; దాన్ని చూడటానికి ప్రజలు ఏటా అనేక కోట్లు ఇచ్చుకుంటున్నారు.

ఈ సినిమా ప్రపంచం మామూలు ప్రపంచానికి ప్రతిబింబమని చిత్రనిర్మాతలుకూడా అనటంలేదు. ఆ మాటకు వస్తే ఏ కళలోలైనా ప్రపంచంఉన్నది ఉన్నట్టుగా చిత్రించటం జరగదు. అయితే ఉన్నత కళలలో చిత్రించబడే ప్రపంచానికీ, వాస్తవ ప్రపంచానికి కొన్ని సజీవ సంబంధాలుంటాయి. ఈ సంబంధాలే లేకపోతే కళకు ప్రయోజనం ఉండదే అవకాశం కాస్తా పోతుంది. దాని జీవితంలో ఆదరణీయమైన స్థానం ఉండదు.

జీవితానికీ కళకూ మధ్య ఉండే సజీవమైన సంబంధాలు ప్రధానంగా రెండు: ఒకటి వాస్తవికత, ఇది కళ యొక్క బాహ్యరూపానికి చెందినది; రెండోది జీవిత సత్యం, ఇది కళయొక్క అంతస్సుకు సంబంధించి ఉండేది.

సినిమా ప్రపంచానికి వాస్తవ ప్రపంచానికీ మధ్య ఈ రెండు రకాల సంబంధాలూ కనపడవు. సాధారణంగా మనం సినిమాలలో నిజమైన మధ్య తరగతి ఇళ్లు చూడం. చూడటానికి బాగుంటాయిగాని వాటిని మనం నిత్య జీవితంలో భరించలేం. ఆస్‌ఫాలూ, ఫర్నిచరూ, బీరువాలూ, ఆ కిటికీలూ, ఆ తివాసీలూ, ఆ దీపాలూ, వాటి షేడ్‌లూ, అమంచాలూ, ఆ మెట్లూ (హోటు దండుగ!) ఇవన్నీ మాయాలోకపు నిర్మాణాలయిందలేకు. ఈమధ్య చేసిన ఒక తమిళ చిత్రంలో పోలీసువాడి ఇల్లు చూపించారు. దివ్యంగా ఉంది. అహోరాత్రాలూ దీపాలు వెలిగిపోతున్నాయి. వాడి ఎలెక్ట్రిసిటీ బిల్లు తలుచుకుంటే నాకు గాభరా ఎత్తింది!

సినిమాల మేకప్, దుస్తులూ వగైరాలన్నీ జీవితానికిభిన్నంగా కనేవుంటాయి. సినిమా పాత్రలన్నీ లిప్‌స్టిక్ వేసుకుంటాయి, ఖరీదైన దుస్తులుధరిస్తాయి, మరపాత్రలు బూట్లుగానీ, చెప్పులుగానీ ధరిస్తే అని సరికొత్తగా ఉంటాయి. అంతా "బ్రాండ్ న్యూ!" పాత్రలన్నీ దాతోనూ, ఆరోక పరిస్థితిలోనూ ఏమీ సంబంధంలేదు ఇళ్ళ విషయంలో లాగే! కాస్తుకనిపిస్తే అవి ప్రొడ్యూసర్లుకానే సరికొత్త మోడల్స్ లాగా ఉంటాయి ..... ఒక్కటే నాకాక్షేపం కాదు: ఇంతమంచి ఇళ్లూ, కార్లూ, కరెంటు దండగ దీపాలూ, కొత్త చెప్పులూ, షూలూఉండికూడా, వీళ్లు ఇళ్ళలో సీలింగ్ ఫాన్‌లుగాని, ఆఖరుకు టేబిల్ ఫాన్‌లుగాని ఎందుకు పెట్టుకోరు!

ఆఖరుకు సినిమా ప్రకృతే చేసుగా ఉంటుంది. సినిమా చెట్లుమీద పక్షులుండవు. ఎప్పుడన్నా పావురాలుంటాయి. ఎందుకుంటాయంటే, మనం మామూలు చెట్లుమీద వాటిని చూచేదనక అయుంటుంది. సినిమాదం రుడు, చంద్రుడి సైనుంచి చూస్తే భూమి కనబడే ప్రమాణంలో ఉంటాడు. చంద్రుడికి దీపుపెట్టి నిలబడిన నాయికీ నాయకుల ముఖాలపై ఆ చంద్రుడి కాంతి పడుతూంటుంది. (ఇందులో ఐన్‌స్టయిన్ సిద్ధాంతియొక్క పారడీ ఏదైనా ఉందేమో!)

ముష్టెత్తుకునేవాళ్ళ యేడి, అంట్లుతోముకునేవాళ్ళయేడి, డాక్టర్లయేడి, విద్యార్థులయేడి, ఉద్యోగాన్వేషులయేడి - నాయికా నాయక పాత్రలు విధిగా పాడితీరాలి. ఈ పాత్రలు డ్యాన్సు చెయ్యటంకూడా తప్పనిసరి అవుతున్నది. ఇంకొన్నాళ్ళుపోతే డ్యాన్సు చెయ్యటం చాతకానివాడు హీరో వేషానికి పనికిరాని పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.

ఇదంతా ఏమిటి? సినిమాలో వాస్తవికతకుండే అవకాశం మరే ఇతర కళలోనూలేదే! ఇంతమంది నిర్మాతలూ, కథారచయితలూ, కవులూ, గాయకులూ చేరి ఇంత అవాస్తవికమైన సినిమా ప్రపంచాన్ని లక్షలూ, కోట్లూ ధారపోసి ఎందుకు సృష్టిచేస్తున్నట్టు?

దీనికి ఒకటే కారణం: సినిమా ఇంకా చాచా భాగోతంగానే ఉంది. కళగా దానికి ఏతత్వం లభించలేదు. సిద్ధాంతరీత్యా సినిమాకళే అనేక కళల సమీళితమే కావచ్చు. కాని పరిణామరీత్యా సినిమా ఇంకా బహుకళల మిశ్రమంగానే ఉన్నది. ఒక్క సినిమా ప్రదర్శనలో ప్రేక్షకుడు బహుప్రదర్శనకు గురిఅవుతున్నాడు— అందమైన వ్యక్తులు, అందమైన సెట్టింగులు, నేత్రపర్వమైన ఫొటోగ్రఫీ, కర్ణపేయమైన సంగీతం, ఉత్సాహజనకమైన నృత్యాలు, (ఎవరో ఉన్నట్టు) పిటితో బాటు కొంత కథా, దాని అవసరాలకు గాను ఏడుపులూ, పెడబొబ్బలూ, రంకెలూ, వికవికలూ వగైరా.

సినిమాల బహిస్సౌష్ఠవం ఇలాటి నానాత్వం పాలైనప్పుడు దాని అంతస్సులోకి వాస్తవికత ప్రవేశించలేదు. వాస్తవికమైన కథల్లో పాత్రలు అందంగా ఉండి, రమ్యంగా పాడి, రమణీయమైన పరిసరాల్లో నివసించాలంటే అది సాధ్యమయేదికాదు. జీవితంలో భక్షణలు జెస్తారు నిగా డ్యాయట్లు పాడరు. ఒక్క డ్యూయట్లు మానేస్తే చాలు సినిమాలకు అడుగు ఊడిపోతుంది — అని నిర్మాతల భయం. ఒక ఆర్టు డైరెక్టరు అన్నట్లు, మన సినిమాలలో ఒక్క నిజమైన గుడిసె కనిపించలేదు. అదివిధంగా సహజమైన సన్నివేశాలుగాని, వాస్తవమైన సమస్యలుగాని సినిమాలలోకి ఒక్కంతైన ప్రవేశించలేకుండా ఉన్నాయి.

ఈ పరిస్థితిలో కళల "ఇంటెగ్రేషన్" జరగడమా, లేక ఈ చాచా భాగోతానికి అనుకూలమైన కథలు మాత్రమే రాసుకోవటమా జరిగితేగాని సినిమా కళకు ముక్తిలేదు. ఈ కాలానికి చెందిన కథలే ఎందుకు తీసుకోవాలి? ఇతర కాలాలు లున్నాయి, దేశాలున్నాయి, ఇతర ప్రదేశాలు కూడా ఉన్నాయి. సినిమా కథలు అక్కడికి వెళ్ళితే మంచిది. సాంఘికంగా ఉండటానికి ప్రయత్నించే కథలే మరింత బాధాకరంగా ఉంటున్నాయి.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కొత్త చెప్పులూ, షూలూఉండికూడా, వీళ్లు ఇళ్ళలో సీలింగ్ ఫాన్‌లుగాని, ఆఖరుకు టేబిల్ ఫాన్‌లుగాని ఎందుకు పెట్టుకోరు!

ఆఖరుకు సినిమా ప్రకృతే చేసుగా ఉంటుంది. సినిమా చెట్లుమీద పక్షులుండవు. ఎప్పుడన్నా పావురాలుంటాయి. ఎందుకుంటాయంటే, మనం మామూలు చెట్లుమీద వాటిని చూచేదనక అయుంటుంది. సినిమాదం రుడు, చంద్రుడి సైనుంచి చూస్తే భూమి కనబడే ప్రమాణంలో ఉంటాడు. చంద్రుడికి దీపుపెట్టి నిలబడిన నాయికీ నాయకుల ముఖాలపై ఆ చంద్రుడి కాంతి పడుతూంటుంది. (ఇందులో ఐన్‌స్టయిన్ సిద్ధాంతియొక్క పారడీ ఏదైనా ఉందేమో!)

ముష్టెత్తుకునేవాళ్ళ యేడి, అంట్లుతోముకునేవాళ్ళయేడి, డాక్టర్లయేడి, విద్యార్థులయేడి, ఉద్యోగాన్వేషులయేడి - నాయికా నాయక పాత్రలు విధిగా పాడితీరాలి. ఈ పాత్రలు డ్యాన్సు చెయ్యటంకూడా తప్పనిసరి అవుతున్నది. ఇంకొన్నాళ్ళుపోతే డ్యాన్సు చెయ్యటం చాతకానివాడు హీరో వేషానికి పనికిరాని పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.

ఇదంతా ఏమిటి? సినిమాలో వాస్తవికతకుండే అవకాశం మరే ఇతర కళలోనూలేదే! ఇంతమంది నిర్మాతలూ, కథారచయితలూ, కవులూ, గాయకులూ చేరి ఇంత అవాస్తవికమైన సినిమా ప్రపంచాన్ని లక్షలూ, కోట్లూ ధారపోసి ఎందుకు సృష్టిచేస్తున్నట్టు?

దీనికి ఒకటే కారణం: సినిమా ఇంకా చాచా భాగోతంగానే ఉంది. కళగా దానికి ఏతత్వం లభించలేదు. సిద్ధాంతరీత్యా సినిమాకళే అనేక కళల సమీళితమే కావచ్చు. కాని పరిణామరీత్యా సినిమా ఇంకా బహుకళల మిశ్రమంగానే ఉన్నది. ఒక్క సినిమా ప్రదర్శనలో ప్రేక్షకుడు బహుప్రదర్శనకు గురిఅవుతున్నాడు— అందమైన వ్యక్తులు, అందమైన సెట్టింగులు, నేత్రపర్వమైన ఫొటోగ్రఫీ, కర్ణపేయమైన సంగీతం, ఉత్సాహజనకమైన నృత్యాలు, (ఎవరో ఉన్నట్టు) పిటితో బాటు కొంత కథా, దాని అవసరాలకు గాను ఏడుపులూ, పెడబొబ్బలూ, రంకెలూ, వికవికలూ వగైరా.

సినిమాల బహిస్సౌష్ఠవం ఇలాటి నానాత్వం పాలైనప్పుడు దాని అంతస్సులోకి వాస్తవికత ప్రవేశించలేదు. వాస్తవికమైన కథల్లో పాత్రలు అందంగా ఉండి, రమ్యంగా పాడి, రమణీయమైన పరిసరాల్లో నివసించాలంటే అది సాధ్యమయేదికాదు. జీవితంలో భక్షణలు జెస్తారు నిగా డ్యాయట్లు పాడరు. ఒక్క డ్యూయట్లు మానేస్తే చాలు సినిమాలకు అడుగు ఊడిపోతుంది — అని నిర్మాతల భయం. ఒక ఆర్టు డైరెక్టరు అన్నట్లు, మన సినిమాలలో ఒక్క నిజమైన గుడిసె కనిపించలేదు. అదివిధంగా సహజమైన సన్నివేశాలుగాని, వాస్తవమైన సమస్యలుగాని సినిమాలలోకి ఒక్కంతైన ప్రవేశించలేకుండా ఉన్నాయి.

ఈ పరిస్థితిలో కళల "ఇంటెగ్రేషన్" జరగడమా, లేక ఈ చాచా భాగోతానికి అనుకూలమైన కథలు మాత్రమే రాసుకోవటమా జరిగితేగాని సినిమా కళకు ముక్తిలేదు. ఈ కాలానికి చెందిన కథలే ఎందుకు తీసుకోవాలి? ఇతర కాలాలు లున్నాయి, దేశాలున్నాయి, ఇతర ప్రదేశాలు కూడా ఉన్నాయి. సినిమా కథలు అక్కడికి వెళ్ళితే మంచిది. సాంఘికంగా ఉండటానికి ప్రయత్నించే కథలే మరింత బాధాకరంగా ఉంటున్నాయి.

సుప్రసిద్ధ ఫిలిమ్సువారి 'మహాభారతము'లోని యుద్ధభూమిలో కృష్ణార్జునులుగా మహీపాల్, త్రిలోక్ కపూర్‌లు.

సినీమాథియేటర్లలో సంక్షేమ కార్యక్రమాలపట్ల నిర్లక్ష్యం

పరిశ్రమలలో పనిచేయువారి జీవన ప్రమాణము నభివృద్ధిచేయుటకూ, పనివారలసాంఘిక, ఆర్థిక పరిస్థితులను చక్కబరచుటకూ పరిశ్రమల యజమానులు, రాష్ట్రప్రభుత్వమూ అనేక అభివృద్ధి పథకాలు చేబట్టుతున్నాయి. ఇవే సాంఘిక సంక్షేమ కార్యక్రమములు. కార్మికుల సౌకర్యార్థం చేయు పనులు, వారి ఆర్థిక, శారీరక, మానసిక బాధలను విమోచించు పనులూ సంక్షేమ కార్యక్రమములుగా పరిగణింపబడును.

ఏపరిశ్రమకానా పనివాయళారోగ్యంగా ఆరోగ్యవంతులుగా వుండుటవసరము సరియైన విధంగా సంక్షేమ కార్యక్రమములు ఆచరించినచో పనివాయ ఏవిధమగు చిక్కులు లేకుండా పరిశ్రమ కంటకిలేకా తామే బాధ్యులమని తలంచెదరు. అంతేగాకుండా పరిశ్రమ ప్రశాంతంగా, పరిపూర్ణ సంతృప్తికరంగా, నిశ్చలంగా ఆర్థిక చిక్కులు లేకుండా సాగిపోతుంది.

అప్పుడప్పుడు వినోద కార్యక్రమములు ద్వారా పనివారు మానసిక సంతృప్తి పొందుదురు.

ఇండియాలో సంక్షేమ కార్యక్రమములు ఆవశ్యకతకు చాల కారణములు వున్నవి. ఫలితంగా చాల తక్కువ సౌకర్యములు జరగుచున్నవి.

సంక్షేమ కార్యక్రమములలో క్యాంటీన్ ఒకముఖ్యమగుభాగము. పనివారికి తక్కువ ఖర్చుకు భోజన, ఫలహారములు అందజేయుట క్యాంటీన్ ముఖ్యోద్దేశము. పదార్థములన్నియు ఆరోగ్యము నభివృద్ధి చేయునవిగా ఉండవలెను. కొన్నికొన్ని సందర్భాలలో - భోజన విరామసమయములు న్నా పనివారు ఇండ్లకు భోజనమునకు పోవుట, ఇండ్లనుండి భోజనము వెంట తెచ్చుకొనుట మొదలగునవి కూడా చేయరు. కనుక క్యాంటీన్లు ఎంతో అవసరం

ప్రస్తుతం ఒక్క డిస్ట్రిబ్యూటింగ్ ఆఫీసులోనైనా క్యాంటీన్ లేనందున పనివారందరూ భోజన విరామ సమయంలో సమీపమునగల హోటళ్ళలో భోజనము, ఫలహారము మొదలగునవి తీసుకొనుచున్నారు. లేదా ఆహారము లేకుండానే వుంటున్నారు. తక్కువ జీతపు పనివాయ హోటళ్ళలో రేట్లను చెల్లించలేరు. కొంత మంది పనివారు ఇంటినుండి భోజనము తెచ్చుకొన్నా, కార్యభారంవలన భోజనము చేయుటకు సమయం దొరకదు.

థియేటర్లలోగల క్యాంటీన్లను యజమానులు గాని, ఇతర కాంట్రాక్టర్లు దారులుగాని నడుపుదురు. విజయవాడ థియేటర్లలోగల క్యాంటీన్లు అన్నియు కంట్రాక్టర్లదారులే నడుపుదున్నారు.

ప్రస్తుతము నడుపబడు క్యాంటీన్లన్నియు అసంతృప్తికరంగా ఉన్నవి. సరియైన సీటింగ్ లేదు. పిటిలో ఆహారవిలువలుకూడా తక్కువ. నిజంచెప్పాలంటే ఈ క్యాంటీన్లు పనివారి కొరకు కాకుండ ప్రజలనిమిత్తమే ఏర్పాటు చేయబడినట్లున్నది.

విజయవాడలోని ఒక హోటలులోగల క్యాంటీన్‌లో పనివారికి, ప్రజలకూ అమ్మబడు పదార్థములు. వాటి ఖరీదులు ఈ దిగువ చూపబడినవి.

విక్రయించు ఆహార పదార్థములు	ప్రజలకు (ఖరీదు)	పనివారికి (ఖరీదు)	లగ్గింపు రేటు పెర్సెంటేజి
	రూ.	రూ.	సా.
కాఫీ	0-15	0-13	13.3
టీ	0-13	0-10	23.0
కోవా	0-25	0-20	20.0
కేక్	0-25	0-19	24.0
బిస్కెట్	0-25	0-20	20.0
ద్రాక్ష	0-37	0-30	16.2
ఆరెంజి	0-25	0-20	20.0

విజయవాడలో థియేటర్లలోని క్యాంటీన్లు అన్నియు ప్రజలకొరకే నడుపబడుచున్నవి. ఐదు థియేటర్లలో మాత్రము యజమానులు, వారిపనివారికి ప్రదర్శనము జరుగునప్పుడు, క్యాంటీన్లలో లేనిరు ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేసిరి.

ప్రజల సమక్షంగా ఆకర్షించే యీ సరిశేష పనివారికి సౌకర్యములు కలుగజేయు విషయంలో చాల వెనకబడియున్నది. యజమానులుసాధారణంగా పనివారికి క్యాంటీన్, తదితర సౌకర్యములు కలుగజేయుటగాని, క